‘సంసిద్ధత’పై సర్వే

నేడు పరిశీలన చేయనున్న ఎన్సీఈఆర్టీ ప్రొఫెసర్ పూజా పాటిల్

ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు పరిశీలన కోసం టూల్స్ అందజేత

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 5 : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఒకటో తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న పాఠశాలల సంసిద్ధతపై మంగళవారం సర్వే చేపట్టనున్నారు. రోజువారీ కార్యాచరణకు సంబంధించి ఉపాధ్యాయులకు కరదీపికను అందించారు. ఒకటో తరగతి విద్యార్థులకు బోధన, ఇతర అంశాలపై ఎంపిక చేసిన పాఠశాలల్లో మంగళ, బుధ వారం సర్వే నిర్వహించనున్నారు. దీనిని పరిశీలించేందుకు జాతీయ విద్యా పరిశోధనా శిక్షణ సంస్థ(ఎన్సీఈఆర్టీ) ఢిల్లీ నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్ పూజా పాటిల్ సోమవారం ఖమ్మం చేరుకున్నారు. డీఈవో కార్యాలయంలో సోమవారం సూర్యాపేట-ఖమ్మం జిల్లాలకు చెందిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు పాఠశాల పరిశీలనకు అవసరమైన టూల్స్‌ను అందజేసి.. పరిశీలించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు.

టూల్స్‌ను డీఈవోకు అందిస్తున్న ఎన్సీఈఆర్టీ ప్రొఫెసర్ పూజా పాటిల్

సర్వే నిర్వహించే పాఠశాలలు ఇవే..

పాఠశాల సంసిద్ధతలో భాగంగా మంగళవారం ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల, బుధవారం మల్లెమడుగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఇన్వెస్టిగేటర్లతో సహా పూజా పాటిల్ సందర్శించి సర్వే చేపట్టనున్నారు. హెచ్ఎంలు, ఒకటో తరగతి బోధించే ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో పాఠశాల సంసిద్ధత కార్యక్రమాన్ని సమీక్షించి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేయనున్నారు. సర్వేకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సంభానినగర్ నుంచి టి.జీవన్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎన్ఎస్పీ కాలనీ నుంచి ఉపాధ్యాయుడు రవి ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లుగా వ్యవహరించనున్నారు.

ఫలితాల ఆధారంగా..

కాగా.. అవగాహన కార్యక్రమంలో డీఈవో సోమశేఖర శర్మ మాట్లాడుతూ సర్వే పకడ్బందీగా నిర్వహించి ఫలితాలు ఆధారంగా తదుపరి కార్యాచరణ చేపడతామన్నారు. ఒకటో తరగతి విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరాంతానికి రావాల్సిన అన్ని సామర్థ్యాలు నేర్పేందుకు ప్రణాళికతో ముందుకెళ్తామన్నారు. కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కేశవపట్నం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

16 మంది వ్యవసాయాధికారుల బదిలీ

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 5 : జిల్లా వ్యవసాయ శాఖలో బదిలీల ప్రక్రియ కొనసాగుతోంది. జిల్లావ్యాప్తంగా 129 క్లస్టర్లకుగాను.. 52 క్లస్టర్లకు చెందిన వ్యవసాయ శాఖ విస్తరణ అధికారుల బదిలీల ప్రక్రియ శనివారం ముగిసింది. సోమవారం సాయంత్రం మరోసారి రఘునాథపాలెం మండలం వీవీ పాలెం రైతువేదికలో వ్యవసాయ శాఖ బదిలీల ప్రక్రియ కొనసాగింది. ఆన్‌లైన్ ద్వారా రాష్ట్ర వ్యవసాయాధికారులు చేపట్టిన ప్రక్రియలో మండల వ్యవసాయాధికారులతోపాటు జిల్లా వ్యవసాయ శాఖ, బీసీ ల్యాబ్, భూసార పరీక్షా కేంద్రం, ఏవో టెక్నికల్ అధికారులకు స్థాన చలనం కలిగింది. అర్హత కలిగిన 40 మంది ఏవోలకు బదిలీ అయ్యింది. మంగళవారం మినిస్టీరియల్ స్టాఫ్, డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, జిల్లా వ్యవసాయాధికారి బదిలీల ప్రక్రియ కొనసాగే అవకాశం ఉంది. బదిలీ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఉత్తర్వులను రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారికంగా జారీ చేయనున్నది.

బదిలీ అయిన వ్యవసాయాధికారుల వివరాలు

పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ అయిన స్థానం
డి.రామకృష్ణ	డీఏవో కార్యాలయం	ఇల్లెందు ఏడీ కార్యాలయం
ఏ.శ్రీదేవి	బీసీ ల్యాబ్ ఏవో	మరిపెడ ఏడీఏ కార్యాలయం
టి.చాయరాజ్	డీఏవో కార్యాలయం	ఏవో సీరోలు
జి.వినయ్‌కుమార్	డీఏవో కార్యాలయం	టెక్నికల్ నర్సింహులపేట
కె.రాజు	డీఏవో కార్యాలయం	మహబూబాబాద్ ఏడీఏ కార్యాలయం
పి.వాహిణి	ఏవో ఎస్‌టీఎల్	ఏవో దంతాలపల్లి
జె.ఉమానగేశ్	డీఏవో కార్యాలయం	ఖమ్మం రూరల్
మందా ప్రసాద్	డీఏవో కార్యాలయం	నేలకొండపల్లి
విజయ్‌భాస్కర్‌రెడ్డి	ఎర్రుపాలెం	బోనకల్
ఎస్.సరిత	బోనకల్	ముదిగొండ
ఎస్‌వీకే.నారాయణరావు	నేలకొండపల్లి	బీసీ ల్యాబ్
కె.ఉమామహేశ్వరరెడ్డి	సింగరేణి	రఘునాథపాలెం
ఇంటూరి భాస్కర్‌రావు	రఘునాథపాలెం	ఏవో ఎఫ్‌టీసీ
వి.నాగేశ్వరరావు	ఖమ్మం రూరల్	ఏవో ఎస్‌టీఎల్
ఎస్.పవన్‌కుమార్	వైరా	డీఏవో కార్యాలయం, ఖమ్మం
మందుల రాధ	ముదిగొండ	ఎర్రుపాలెం

న్యాయకోవిదులతో బీఆర్ఎస్ నేతల భేటీలో ‘వద్దిరాజు’

బీఆర్ఎస్ నేతలతో కలిసి న్యాయకోవిదులతో భేటీ అయిన ఎంపీ వద్దిరాజు

ఖమ్మం, ఆగస్టు 5: దేశ రాజధాని ఢిల్లీలో బీఆర్ఎస్ నేతల బృందం సోమవారం చేపట్టిన పర్యటనలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎన్నికల గుర్తుతో గెలిచి.. ఆ తరువాత వేరే పార్టీలోకి ఫిరాయించిన శాసనసభ్యులపై అనర్హత వేటు వేసే అవకాశాలపై రాజ్యాంగ నిపుణులు, న్యాయకోవిదులతో పార్టీ నేతలు జరిపిన చర్చల్లో వద్దిరాజు కూడా పాల్గొన్నారు. ఈ బృందంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, గంగుల కమలాకర్, జగదీశ్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

కరాటే చాంపియన్‌షిప్‌లో ‘న్యూఇరా’ విద్యార్థి ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 5: నగరంలోని న్యూఇరా పాఠశాల విద్యార్థి అమీర్‌పాషా కరాటే చాంపియన్‌షిప్‌లో సత్తా చాటినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ పీ.భూమేశ్వరరావు సోమవారం తెలిపారు. గురూ షోటోకాన్ అకాడమీ నిర్వహించిన జాతీయ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో బ్లాక్ బెల్ట్ విభాగంలో రాష్ట్రస్థాయిలో 2వ స్థానంలో నిలిచి మెమెంటో, నగదు బహుమతి గెలుచుకున్నట్లు వివరించారు. కాగా, సదరు విద్యార్థిని చైర్మన్ ఇంజం వెంకటరమణారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

త్రివేణి విద్యార్థుల సత్తా..

ఇటీవల వరంగల్‌లో జరిగిన కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో ఖమ్మంలోని త్రివేణి స్కూల్ విద్యార్థులు కీర్తన, సంధ్య, తేజలు మొదటి స్థానంలో, అపర్ణ, నవీన్ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ సోమవారం తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

శ్రావణం షురూ..

- ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనున్న మాసం
- పూజలు, వ్రతాలు, బానోలు, పెళ్లిళ్ల తో సందడి
- 16 వరలక్ష్మీ వ్రతం, 19 రాఖీ పండుగ

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 5 (నమస్తే తెలంగాణ) : సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే శ్రావణ మాసం వచ్చిందంటే పండుగల సందడి తెచ్చినట్లే. ఆలయాల్లో నిత్య పూజలు, వ్రతాలు, ఇళ్లల్లో వివాహ శుభకార్యాలు, ఆధ్యాత్మిక శోభను సంతరించుకునే విధంగా పూజలు. శ్రావణ మాసం.. మహా విష్ణువు, ఆయన సతీమణి మహాలక్ష్మి అమ్మవారికి అత్యంత ప్రీతికమైన మాసం. శ్రావణ మాసంలో ఒక్కో రోజు ఒక్కో దేవతను పూజించాలని శాస్త్రం చెబుతుంది. అందుకే లక్ష్మీ అవతారంలో ఉన్న అమ్మవార్లను మహిళలు ప్రత్యేకంగా కొలుస్తారు.

ఒకవైపు బోనాలు.. మరోవైపు వ్రతాలు

ఇప్పటికే ఆషాఢ బోనాలతో ఆలయాలు, ఇళ్ల కళకళలాడే తరుణంలో శ్రావణ మాసంలో కూడా బోనాలు అమ్మవారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. మరోవైపు వ్రతాల నిర్వహణతో ఇంటింటా పండుగ వాతావరణం కనిపించనున్నది. వరలక్ష్మీ, సత్యనారాయణస్వామి వ్రతాలు, భక్తుల ఆలయాల సందర్శనతో శ్రావణం ఆధ్యాత్మికతతో పరిఢవిల్లనున్నది.

మోగనున్న పెళ్లిబాజాలు

మరోవైపు నిన్నటి వరకు ఆషాఢంతో పుట్టింటికి వెళ్లిన కొత్త పెళ్లి కూతుర్లు అత్త గారింట్లోకి అడుగు పెట్టబోతున్నారు. శ్రావణ పట్టీతో మెట్టింటికి వెళ్లి పూజల్లో పాల్గొననున్నారు. అంతేకాక ముహూర్తాలకు వేళ కావడంతో పెళ్లి బాజాలు మోగనున్నాయి. ఈ నెల 8 నుంచి 30 తేదీ వరకు మంచి రోజులు ఉండడంతో పెళ్లి ముహూర్తాలు పెట్టేందుకు పురోహితులు సిద్ధమవుతున్నారు. ఈ నెల 16న వరలక్ష్మీ వ్రతం, 19న రాఖీ పండుగ జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.



BLOCKBUSTER నేడే చూడండి
GANGA ENTERTAINMENTS
శివం భజే
MAHESWARA REDDY MOOLI APSAR
SIVENDRA ANITH MADADI VIKAS BADISA
SAHI SURESH CHOTA K PRASAD NAIDU-PHANI
సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ -11.00, 2.00, 6.00, 9.00
MYTHRI జగదాంబ - ఘట్‌కేసర్
సాయిరామ్ - మల్కాజ్‌గిరి
విజేత 70 ఎ/సి-బోరబండ
శ్రీదేవి 70 ఎ/సి-చిలకగూడ
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్
సుష్మ ఎ/సి - వనస్థలిపురం
వైజయంతి ఎ/సి-నాచారం
సంతోష్ ఎ/సి - ఇబ్రహింపట్నం
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
సెవెన్‌హిల్స్ ఎ/సి- ఖైరతాబాద్
సూపర్ ఎ/సి-బాలాపూర్
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
బిఆర్ హైటెక్ ఎ/సి - మాదాపూర్
స్వప్న 35 ఎ/సి- కాటేదాన్
శ్రీరాములు - అంబర్‌పేట్
తాక్మూరి ఎ/సి - ఇసిఐఎల్
లక్ష్మి 70 ఎ/సి-శంషాబాద్
అంజలి ఎ/సి - సికింద్రాబాద్
SVC సంగీత-ఆర్‌సిపురం
అలంకార్ ఎ/సి-లంగర్‌హౌస్
శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్
వెంకటరమణ - కాచిగూడ
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల
శ్రీకృష్ణ 70 ఎ/సి-ఉప్పల్
సాయిరంగ ఎ/సి-మియాపూర్
రాఘవేంద్ర - బీబీనగర్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
AMR ఎఎంఆర్- మౌలాలి
PVR పెంట్‌హౌస్ - పంజాగుట్ట
MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట
Cinepolis సుధ ఎ/సి - శాలిబండ
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్‌బినగర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
MOVIETIME మైత్రీమాల్-సనత్‌నగర్
మిరజ్ పీవీఆర్ - దిల్‌సుఖ్‌నగర్
AAA ఎఎంఆ ఎ/సి - అమీర్‌పేట్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
మిరజ్ పీవీఆర్ - ఐదిఏల్
అపర్ణ పీవీఆర్ - వల్లగడ్డ
PVR గలేరియా - పంజాగుట్ట
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
మిరజ్ పీవీఆర్ - చందానగర్
AMB ఎఎంబి ఎ/సి -గచ్చిబౌలి
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్
Cinepolis CCPL- మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి
ASIAN పీవీఆర్ -ఉప్పల్
లక్ష్మీనరసింహ- మియాపూర్
PVR ఐనాక్స్ - బంజారాహిల్స్
ASIAN పీవీఆర్ - కొంపల్లి
INOX జి.ఎస్.ఎమ్ - మణినాగూడ
ASIAN cinemaa పీవీఆర్ - ఆర్.సి.పురం
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
INOX పత్తనెక్సిప్ మాల్స్ - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
ASIAN పీవీఆర్ - అత్తాపూర్
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
ఏషియన్ శ్రీకాళ - కాప్రా
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
జెపి ఎ/సి - చందానగర్
MULTIPLEX విజయలక్ష్మి-ఎల్‌బినగర్
లక్ష్మీకళ - మూసాపేట్
ఎ.ఎం.ఆర్ - నారపల్లి
షా కాంప్లెక్స్ - చింతల్
GPR జిపిఆర్-కూకట్‌పల్లి
వరంగల్ జిల్లా
వెంకట్రామ ఎ/సి - వరంగల్
పీవీఆర్ యస్2 - వరంగల్
అశోక 70